నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

గురువారం అక్టోబర్ 03, 2024 www.navatelangana.com

వెల్మగూడెం పంచాయతీని తనిఖీ చేసిన ఎంపీడీఓ



నవతెలంగాణ-పెద్దవూర

మండలం లోని వెల్మగూడెం గ్రామపంచాయతీని మండల ప్రజాపరిషత్ అధికారి మానే ఉమాదేవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ లోని శానిటేషన్ ,డ్రై వెస్ట్ రికార్డ్ లనుపరిశీలించారు. గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ఆరా తీశారు .ఏయే సమస్యలు ఎక్కువగా గ్రామ సచివాలయానికి వస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సచివాలయంలో అందాల్సిన సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా సిబ్బంది కృషి చేయాలన్నారు.ఉపాది హామీ పనుల గుర్తింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

లియాఫీ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎల్ఐసీ కార్యాలయం ఆవరణలో లియాఫి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధ:గా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం లికేక్ కట్ చేసి స్వీట్లు సభ్యులకు పంపిణీ చేశారు. లియాఫీ ఆల్ ఇండియా నాయకులు బొబ్బ ఇంద్రారెడ్డి, జోనల్ నాయకులు రాపోలు వెంకటేశ్వర్లు మాట్లాడారు.సంఘం ద్వారా ఏజెంట్ల సమస్యలను ఎన్నింటినో పరిష్కరించుకున్నట్లు తెలిపారు. ఏజెంట్ల గ్రాట్యూటి, గ్రూప్ ఇన్సురెన్సు, క్లబ్ మెంబర్స్ బెనిఫిట్స్ సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ నాయకులు బండి వజ్రారెడ్డి మిర్యాలగూడ బ్రాంచ్ అధ్యక్షులు జర్పల హనుమంతు నాయక్, కార్యదర్శి వనం వేదమూర్తి, కోశాధికారి కర్నాటి శేఖర్, పాల్గొన్నారు.

నేటి నుండి డిజిటల్ కార్డు సర్వే ప్రారంభం

- మున్సిపల్ వార్డు, గ్రామ పంచాయతీ లో పైలట్ పద్ధతిన ప్రారంభం
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

వ్యక్తులకు ఆధార్ కార్డు ఉన్నట్లే కుటుంబానికి కూడా ఒక కార్డు ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కుటుంబ డిజిటల్ కార్డు ఇచ్చేందుకు నిర్ణయించిందని, ఇందులో భాగంగానే గురువారం నుండి పైలెట్ పద్ధతిన జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక మున్సిపల్ వార్డు, ఒక గ్రామంలో సర్వేను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను సర్వే బృందాలు శ్రద్ధతో, జాగ్రత్తగా నిర్వహించాలని, నిర్లక్ష్యం వహించవద్దని ఆయన సూచించారు. బుధవారం నల్గొండ లోని ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ కుటుంబ డిజిటల్ కార్డు సర్వే బృందాల శిక్షణా కార్యక్రమంలో ఆయనమాట్లాడుతూ ఆధార్ కార్డు ఎన్నో పథకాలకు తప్పనిసరి అయిందని,ఇది వ్యక్తికి మాత్రమే ఉపయోగపడుతున్నదని, అలా కాకుండా కుటుంబానికి కూడా ఒక కార్డు ఎందుకు ఉండకూడదన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పైలట్ పద్ధతిన ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయమై కుటుంబ డిజిటల్ కార్డు అమలు చేస్తున్న రాష్ట్రాలలో రాష్ట్రస్థాయి సీనియర్ అధికారుల బృందాలు అధ్యయనం చేశాయని తెలిపారు. ఈ నెల 7 లోపు సర్వేను పూర్తిచేసి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. 150 గృహాలకు ఒక సర్వే బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో తహసిల్దార్, ఎంపీడీవో పట్టణ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, మండల స్థాయిలో అందుబాటును బట్టి మండల అధికారులు, ఒక ఫోటోగ్రాఫర్ చొప్పున బృందంలో నలుగురు ఉంటారని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా ప్రతి కుటుంబానికి ఒక కార్డు ఇవ్వాలన్నది ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కుటుంబ డిజిటల్ కార్డు పై ప్రజలు అనవసరమైన అపోహలు ఆందోళనలు, చెందకుండ సాధ్యమైనంతవరకు కుటుంబ సభ్యుల వివరాలు, ఫొటో ఇస్తే సరిపోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంస్థల టీ. పూర్ణచంద్ర , అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, నల్గొండ ఇన్చార్జ్ ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

దేశంలో కార్పొరేట్ శక్తులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊడిగం చేస్తు పేదలను విస్మరిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం రాత్రి 20,21,4,5, వార్డుల ఆ పార్టీ శాఖా మహాసభలు పెద్ద బండలో జరిగాయి. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నదని విమర్శించారు. బీజేపీ దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000 ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందని, 60 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని, గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామాలు, పట్టణాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని డిమాండ్ చేశారు.అంతకుముందు అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి మాజీ ముఖ్యమంత్రి బుద్దాదేవ్ భట్టాచార్య ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ, రాసమల్ల రామచంద్రం తదితర అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి. సలీం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక...

అనంతరం నూతన శాఖ కార్యదర్శులుగా 20వ వార్డు పాక లింగయ్య, 21వ వార్డు సలివాజు సైదాచారి, సహాయ కార్యదర్శి శివ, మహిళా శాఖ కార్యదర్శి ఆకిటి లింగమ్మ 4వ వార్డు శాఖ కార్యదర్శి కోట సైదులు,5వ వార్డు శాఖ కార్యదర్శి భూతం అరుణకుమారి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో శాఖ సభ్యులు అన్న బీమోజు పద్మ, పాక దేవి, నోముల యాదయ్య , సాజిద్ అలీ,బోయపల్లి చంద్రమ్మ, మన్నె శంకర్, మారయ్య , పాక మల్లయ్య చంద్రమణి,కోట సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

తిరుమలగిరిసాగర్ : మండల కేంద్రానికి చెందిన బుధవారం మేడిపల్లి మల్లమ్మ మరణించింది. విషయం తెలుసుకున్న పగడాల సైదులు యాదవ్ ఆమె కుమారుడు మేడిపల్లి జయన్నని పరామర్శించి, అంతిమ సంస్కారాల కోసం10వేల ఆర్థిక సహాయం అందజేశారు.

నల్గొండ కలెక్టరేట్ : రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం నల్గొండ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10 గంటలకు నల్లగొండ చేరుకుంటారు. పట్టణంలోని 16 వ వార్డులో రూ. 75.00 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న చంద్రగిరి విల్లాస్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం 16వ వార్డులోనే 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న యంఎన్ఆర్ గార్డెన్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. 10.30 గంటలకు ప్రకాశం బజార్ లో 95 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మటన్ మార్కెట్ భవన ప్రాంగణాన్ని ప్రారంభిస్తారు.35 లక్షలతో ఏఆర్‌నగర్‌లో నిర్మిస్తున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11.30 గంటలకు స్థానికంగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు శ్రీనగర్ కాలనీలోని మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. సాయంత్రం 05.00 గంటలకు నల్గొండ నుంచి బయలుదేరి తిరిగి హైదరాబాద్ వెళతారు.

చండూరు : ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం అనీ గాంధీజీ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణలు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీ విద్యాసంస్థల్లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, గణేష్, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీరంగం హర్షిని అరవింద్ సహకారంతో అమావాస్య సందర్భంగా బుధవారం నకిరేకల్ పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ వాడకట్టు రాధిక, సెక్రటరీ కందగట్ల భవాని, ట్రెజరర్ శ్రీలత, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బ్రహ్మదేవర రామ్మోహన్ , సురేష్ సూరి పాల్గొన్నారు.

చండూరు : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు బజ్జి బండి యజమానులు కల్తీ నూనెను వాడకుండా బుధవారం ఆయన అనుచరులు మున్సిపాలిటీ పరిధిలోని బజ్జిబండి వ్యాపారస్తులకు పదిమందికి మూడు లీటర్ల చొప్పున 35 లీటర్ల నూనె పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్ ,ట్రస్మా జిల్లా అధ్యక్షులు, కోడి శ్రీనివాసులు,కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్ ,మాజీ సర్పంచులు కోడిగిరి బాబు,కారింగు రామూర్తి, గంజి వెంకటేశం,బూతరాజు వేణు,భూతారాజు దశరథ,పన్నాల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.






పామనుగుల్ల జయమ్మ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-చిట్యాల

సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యురాలు, ఐద్వా మాజీ మండల కమిటీ అధ్యక్షురాలు పామనుగుళ్ల జయమ్మ సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు.మండలంలోని తాళ్లవెళ్లంల గ్రామంలో బుధవారంజయమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పని చేయడమే కాకుండా నక్సలైట్ ల నిర్బంధాలను సైతం ఎదుర్కొని భర్త అచ్చాలు కు సహకారం గా నిలిచారని కొనియాడారు. అనంతరం జెండాను నాయకులు జిట్ట నగేష్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, పామనుగుళ్ళ అచ్చాలు,జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ, ఐద్వా మండల నాయకురాలు మేడి సుగుణమ్మ, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, మెట్టు నర్సింహా, కత్తుల లింగస్వామి,పరమేష్, నకిరేకంటి రాములు, గ్రామ శాఖ కార్యదర్శి పామనుగుళ్ళ దశరథ, వివిధ ప్రజా సంఘాల నాయకులు జనగాం అంజయ్య, కొమ్మనపల్లి గోపాలు ,భవన నిర్మాణ కార్మిక సంఘం, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు, జయమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కనకదుర్గమ్మ దేవికి పట్టు వస్త్రాలను సమర్పించిన పద్మశాలీలు

నవతెలంగాణ-చిట్యాల

మున్సిపల్ కేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో ఈనెల 3 నుండి 12వ తేదీ వరకు జరిగే దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేనేత పట్టు వస్త్రాలను ఉరుమడ్ల రోడ్డులో గల ఆంజనేయ స్వామి దేవాలయం నుండి కనకదుర్గాదేవి దేవాలయం వరకు ఊరేగింపుగా తీసుకొని వచ్చి కనకదుర్గా దేవి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ మారగోని ఆంజనేయులు, పద్మశాలి సంఘం నాయకులు జెల్ల మనోహర్, గంజి వెంకటేశం, మిర్యాల ప్రకాష్, మూడ సుదర్శన్, జెల్ల సత్తయ్య ,గంజి అంజయ్య, రచ్చ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కలిగి ఉన్నప్పుడే నిజమైన స్వాతంత్ర్యం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కలిగి ఉన్నప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని,అందుకోసమే గాంధీ మహాత్ముడు కృషి చేశారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు అన్నారు. గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నల్గొండ జిల్లా జైలులో ఏర్పాటు చేసిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన జైలు ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జైలులో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ చెడును వదిలి మంచి మార్గంలో పయనించడానికి ప్రతి ఒక్కరూ సమాజానికి అనుగుణంగా ఉండాలని అన్నారు. జైలులో ఖైదీలకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని, వాటన్నింటినీ ఉపయోగించుకుని సత్ప్రవర్తనతో బయటికి వచ్చి సమాజానికి ఉపయోగపడాలన్నారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ తప్పులు అందరూ చేస్తారని చేసిన తప్పును పశ్చాత్తాపంతో ఆ తప్పును సరిదిద్దుకొని, తిరిగి చేయకుండా ఉండాలన్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలను అందరూ అనుసరిస్తే ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ దీప్తి మాట్లాడుతూ గాంధీజి చెప్పిన విధంగా లక్ష్యం చేరుకునేందుకు మంచి దారిని ఎంచుకోవాలన్నారు.12 వ బటాలియన్ కమాండర్ సత్య శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యలు వచ్చినప్పుడు ఓపికతో ఉండి సరైన మార్గంలో వెళ్తే ఎలాంటి తప్పులు జరగవన్నారు. జిల్లా జైలు సూపరింటెండెంట్ ప్రమోద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా జైలర్ బాలకృష్ణ , ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

భారత ఆహార సంస్థ లో

గాంధీ జయంతి సందర్భంగా భారత ఆహార సంస్థ నల్గొండ జిల్లా కార్యాలయంలో సంస్థ ఉద్యోగులు జాతి పిత కు ఘనంగా నివాళులు అర్పించారు. సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ఈ చిన్న చర్యలు ఎంతో ప్రేరణనిచ్చాయి అని స్వచ్చత హి సేవ నోడల్ అధికారి కే ఎస్ కె ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అధికారులు రఘుపతి, బిల్లా శ్రీనివాసరావు, ఇతర ఉద్యోగులు సతీష్‌రెడ్డి, సంధ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మ గాంధీ సూచిన శాంతియుత మార్గం ఆచరణీయమని,ఆ మార్గం ద్వారా ఎలాంటి సమస్యలైన సాధించుకోవచ్చని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి రవీందర్ నాయక్, నాయకులు మధు నాయక్, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.



దేవరకొండ : మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడవటమే మహాత్ముడి కి ఇచ్చే ఘనమైన నివాళి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేవరకొండ మున్సిపాలిటీ శానిటేషన్ వర్కర్స్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఇవ్వాలనిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ వైస్ చైర్మన్ రహత్ అలీ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి, అధ్యాపకులు మకట్ లాలు , ఏ .శ్రీను , వెంకటేష్, పి. కొండల్, ఆర్. హనుమ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : జాతిపిత మహాత్మ గాంధీ సూచన శాంతి మార్గం ఆచరణీయమని ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకులు. సామాజికవేత ధీరావత్ హన్య నాయక్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన విగ్రహానికి చిన్నారులతో కలసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రమాబాయి. సుధారాణి. ఆశ్రమ చిన్నారులు పాల్గొన్నారు.

మర్రిగూడ : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో,ఆదేవిధంగా మండలంలోని శివన్నగూడ గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ ఆధ్వర్యంలో,దామెర భీమనపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ సిలువేరు విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ. మున్నయ్య,కార్యాలయ సిబ్బంది,రమేష్ నేత,ఎరుకల శ్రీనివాస్,పగిళ్ల శ్రీను, వినోద్,అమ్మల రవి,సిరగోని రవి,రమేష్, శేఖర్, సయ్యద్ ప్రక్కదిన్, వీరేష్, వెంకులు, సత్తయ్య,నాగరాజు, సాయి తదితరులు, పాల్గొన్నారు.

చిట్యాల : గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని పెద్దకపర్తి తోపాటు పలు గ్రామాలలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కార్మికులను శాలువాతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో కమిషనర్ పి వీరేందర్, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం ,శిశుపాల్ రెడ్డి , కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, రేముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, కో ఆప్షన్ సభ్యులుపాల్గొన్నారు.

నకిరేకల్ : గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని వాసవి క్లబ్స్ కపుల్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, మునిసిపల్ ఇన్చార్జి చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణ, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్, ప్రధాన కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ఉప్పల సంతోష్ కుమార్, సభ్యులు మీలా సత్యనారాయణ, శ్రీకాకుళ వెంకన్న పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఆధ్వర్యంలో

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో గాంధీ జయంతిని



పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, నాయకులు సోమ యాదగిరి, సందినేని వెంకటేశ్వరరావు, మాద నగేష్ గౌడ్, యానాల లింగారెడ్డి, నడికుడి వెంకటేశ్వర్లు, నోముల కేశవరాజు తదితరులు పాల్గొన్నారు.

దైద రవీందర్ ఆధ్వర్యంలో

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి గాజుల సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

చండూరు : మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, ఎంపీడీఓ కార్యాలయంలో సూపరిటెండెంట్ నరసింహ వారి చిత్రపటాలకు పూలమాలువేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్, మేనేజర్ అరుణ, ఈఈ అరవింద్ రెడ్డి , వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

స్థానిక గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతి వేడుకలను మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అనే విగ్రహానికి పూలు మోడల్స్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్ ,ట్రస్మా జిల్లా అధ్యక్షులు, కోడి శ్రీనివాసులు,కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్ ,మాజీ సర్పంచులు కోడిగిరి బాబు,కారింగు రామూర్తి, గంజి వెంకటేశం,బూతరాజు వేణు,భూతారాజు దశరథ,పన్నాల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలు జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ అ, కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్, నల్గొండ కౌన్సిలర్ యామ కవిత,చండూర్ గ్రంథాలయం మాజీ చైర్మెన్ రాజకుమారి,నల్గొండ పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, మాజీ,జిల్లా అదనపు కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం వద్ద భైరవుని బండ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండ రేణుక అశోక్ రెడ్డి ఆధ్వర్యంలోా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నేబోయిన సుధాకర్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి గూని వెంకటయ్య,ఎస్సి సెల్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు ఎర్ర చైతన్య, బిసి సెల్ అధ్యక్షులు, పిఏసిఎస్ డైరెక్టర్ నోముల రవి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మారుపాక శ్రీధర్ , మాధారం మాజీ ఎంపీటీసీ నోముల జనార్దన్,మాజీ సర్పంచ్ లు అల్లి సైదులు , బెల్లి వీరభద్రం , బొమ్మగాని రవి,నరిగే శంబయ్య ,నిమ్మల కృష్ణమూర్తి , తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని కురుమేడు గ్రామంలోని న్యూట్రిషన్ ప్లాంట్ లో ఉన్న గాంధీ విగ్రహానికి కురుమేడు మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కురుమేటి బజారు, కాంగ్రెస్ జిల్లా నాయకులు రాటకొండ సరేంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ నాది రమేష్, కాంగ్రెస్ యువజన నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని పలు గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో బుధవారం మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను అధికారులు,ప్రజలు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బొమ్మకల్ గ్రామంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు మారుతి వెంకట్ రెడ్డి మాట్లాడారు.కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలు నాయక్,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : దేశం కోసం పోరాడి స్వాతంత్రం తెచ్చిన టువటి మహాత్ముల సేవలు మరువలేనివని కొండమల్లేపల్లి మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మహాత్ముల జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా



పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ . ఇటీవల నూతనంగా ఎన్నికైనటువంటి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్ష ,కార్యదర్శులు సముద్రాల దనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాసులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది శెట్టి సుధాకర్లను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేరుకొండ రాము, నీలం లక్ష్మయ్య, చందా ధనంజయ, గిరి గౌడ్, చంద్రకళ, లక్ష్మీనారాయణ, ఈశ్వర్, గోపాలచారి, కిరణ్, వెంకటేశ్వర్లు ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ : గాంధీ చూపిన అహింసాయుత పోరుబాట అచరణీయమని మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఈకార్యక్రమంలో. డా మిర్యాల రమేష్, డా దోమల రమేష్, డా ఒగ్గు సైదులు, డా మురళి, డా శ్రీనివాసరెడ్డి, హరికిషన్, నరసింహ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ జయంతిని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఏఆ శ్రీనివాస్, రమేష్,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సిఐ రాఘవరావు, రవి కుమార్, ఆర్. ఐ లు సంతోష్, శ్రీనివాస్, నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవ వెలకట్టలేనిది



● మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో పారిశుధ్య కార్మికులు ప్రజల కోసం చేస్తున్న సేవ వెలకట్టలేనిదని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతా హి సేవా 2024 పురస్కారాలను పారిశుధ్య కార్మికులకు అందజేసిన అనంతరం ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని మున్సిపాలిటీలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు నిర్వహించినట్టు తెలిపారు. పరిశుభ్రతకు మనవంతు సహకారం అందిస్తేనే వారి కష్టాన్ని కొంతైనా తగ్గించగలిగిన వారమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, ఈ ఈ సత్య రావు, కౌన్సిలర్లు తాహిర్ పాషా, కో ఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగాండ్ల శ్రీనివాస్, సురేష్, సతీష్, మాజీ కౌన్సిలర్ ఆకుల లవకుశ, బత్తుల జానీ ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్,జవాన్ వెంకన్న, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా లియాఫీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-కోదాడటౌన్



ఆల్ ఇండియా లియాఫీ 60వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని బాలాజీ నగర్‌లో అసోసియేషన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదాడ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) అసోసియేషన్ అధ్యక్షులు కంజుల. మోహన్ రెడ్డి మాట్లాడారు. ఏజెంట్లు అందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అనంతరం గాంధీజయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. 60 సంవత్సరాలు నిండిన ఏజెంట్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వి. మల్లేష్, కోశాధికారి సొందిమియా, గౌరవ అధ్యక్షులుపోతు గంటి వెంకటాద్రి, బివిఎల్ కాంతారావు, డివిజన్ కోశాధికారి రమణారెడ్డి, సూర్యనారాయణ, నంద్యాల రామిరెడ్డి, పెద్ది శేషగిరిరావు, వెంకటేశ్వర్లు,షేక్ ఖలీల్ మధిర వెంకటరెడ్డి, కంబాల శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

ఘనంగా బతకమ్మ సంబురాలు

నవతెలంగాణ-మద్దిరాల

బతకమ్మ పండుగ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మను మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల చెరువుల వద్ద వున్న బతకమ్మ ఘాట్ వద్ద బతకమ్మలను ఒక దగ్గర చేర్చి తెలంగాణ సాంప్రదాయ పాటలను పాడుకుంటూ కోలాటాలు వేసి సాయంత్రం బతుకమ్మలను చెరువులలో వదిలారు.

నూతనకల్: మండల కేంద్రంతో అన్ని గ్రామాలలో బుధవారం ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, గోరుగంటి ఉషారామకిషన్ రావు మాజీ ఎంపిటిసి పన్నాల రామ మల్లారెడ్డి, చురకంటి జానమ్మ పాల్గొన్నారు.



మద్దిరాల

తిరుమలగిరి: తిరుమలగిరి మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో రంగరంగా వైభవంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు ప్రారంభమైనాయి మున్సిపల్ కేంద్రంలోని పాత గ్రామంలోని బొడ్రాయి ప్రాంతంలో, మరియు తిరుమల హిల్స్‌లో, పద్మశాలి కాలనీలో, మాలిపురంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో ఆడుతూ ఆనందోత్సవాలతో నృత్యాలు చేసుకుంటూ ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, నాయకులు ఎల్సోజు నరేష్, సుంకరి జనార్ధన్, మూల అశోక్ రెడ్డి, సంకేపల్లి కొండల్ రెడ్డి, ధరావత్ జుమ్మిలాల్, పేరాల వీరేష్, బత్తుల శ్రీను, పత్తేపురం సుధాకర్, గాదరబోయిన లింగయ్య పాల్గొన్నారు.



తిరుమలగిరి



తుంగతుర్తి

తుంగతుర్తి: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా డీజే పాటలకు డ్యాన్సులు వేశారు.



జమిలీ ఎన్నికలు రాజ్యాంగవిరుద్ధం

● సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

కేంద్రప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నిక అనే నినాదంతో జమిలీ ఎన్నికలు నిర్వహించాలని ఆర్డినెన్స్ తీసుకురావటం రాజ్యాంగ విరుద్ధమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి విమర్శించారు. హుజూర్‌నగర్ మండలంలోని కరక్కాయలగూడెం గ్రామంలో బుధవారం నిర్వహించిన సీపీఐ(ఎం) గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారాలు మోపడానికి పోటీపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శీలం శ్రీను, మండల కమిటీ సభ్యుడు చింతకుంట్ల వీరయ్య, శాఖ సభ్యులు చింతకుంట్ల సైదయ్య, పబ్బతి కోటేశ్వరరావు, ఆయిల్, వెంకటనారాయణ, రవి, సత్యనారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

మేళ్లచెరువు: మండలంలోని రేవూరు గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ గోవిందరాజు అధ్యక్షతన నిర్వహించగా.. ఈ మహాసభకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పేదల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నది సీపీఐ(ఎం) అన్నారు. అనంతరం సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి జీవన బోయిన అచ్యుతావుని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పార్టీ మండల కార్యదర్శి వట్టేపు సైదులు. హుజూర్నగర్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల మురళి. గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకట్ నారాయణ. సీఐటీయూ నాయకులు వెంకన్న, కోటేశ్వరరావు, పద్మ, లింగమ్మ నరసయ్య, కొండలు, రేణుక, మంగమ్మ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు



చిలుకూరు:చిలుకూరు గ్రామాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచాలని చిలుకూరు మండల ఎంపీడీవో గిరిబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన సర్పంచులు వచ్చేవరకు అధికారులు బాధ్యతారహితంగా వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం ఏపీవో దుర్గాప్రసాద్ గ్రామ కార్యదర్శి ఎస్కే షరీఫుద్దీన్ అంగనవాడి టీచర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు బాలుర ఉన్నతపాఠశాలలో ఈనెల 27న నిర్వహించనున్న మహా రుద్రాభిషేకం విజయవంతం చేయాలని స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన రుద్రాభిషేకం సమీక్ష సమావేశంలో ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గజ్జి ప్రభాకర్ నాగేశ్వరరావు విజయ్ మల్లికార్జున్ శ్రీనివాస్ సుధాకర్ శ్రీను మేస్త్రి శివాలయం చైర్మన్ అమర్ సాయిబాబా దేవాలయం చైర్మన్ త్రిపురమళ్ళ అంజయ్య సత్యనారాయణ రాంబాబు లక్ష్మీనారాయణ సతీష్ రామారావు నరసింహారావు పాల్గొన్నారు.

గట్టికల్ ,పాతర్లపహాడ్ గ్రామాల్లో మద్యం నిషేధం

● సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుకు గ్రామస్తులు ప్రతిజ్ఞ

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

ప్రశాంతమైన పల్లెల్లో మద్యం మహమ్మారి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతూ ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేస్తుందని అందుకే మా గ్రామాల్లో మద్యం నిషేధించాలంటూ పల్లెలు నిద్రలేచి ప్రతిజ్ఞలు చేసుకున్నాయి. ఆత్మకూరు మండలంలోని గట్టికల్ పాతర్లపాడు గ్రామాల్లో గాంధీ జయంతి సందర్భంగా గ్రామాల్లో సంపూర్ణ మద్యపాన నిషేధం చేపట్టాలంటే వందలాదిమంది సమావేశాలు ఏర్పాటు చేసుకొని తీర్మాణాలు ప్రతిజ్ఞలు చేసుకున్నారు. గ్రామంలో మద్యం దుకాణాలు వెంటనే మూసివేయాలని ర్యాలీ నిర్వహించారు. గట్టికల్‌లో అఖిలపక్షాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇకనుండి గ్రామంలో ఎప్పుడు మద్యం అమ్ముటంకాని తాగడం కానీ చేయరాదు అంటూ ప్రతిజ్ఞ చేశారు. పాతర్లపాడులో మద్యం విక్రయించినా, సేవించినా జరిమానాలు విధించబడతాయని తీర్మాణాలు చేసుకున్నారు. గట్టికల్ లో జరిగిన మద్య నిషేధ కార్యక్రమానికి మండల ఎస్సై వై. సైదులు



విచ్చేసి గ్రామాల్లో మద్య నిషేధం చేసుకోవడం సంతోషకరమైన శాంతియుతంగా ఉద్యమాలు చేసుకొని గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు యువజన సంఘాలు మహిళా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మద్యపాన నిషేదానికి మండల జర్నలిస్టు సంఘం సంపూర్ణ మద్దతు తెలిపింది.

కొనసాగుతున్న పవిత్ర ఉత్సవాలు

నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. బుధవారం ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, చెన్నూరు విజయకుమార్, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అగ్నికులు బొర్రా వాసుదేవా చార్యులు, తూమాటి శ్రీనివాసాచార్యులు, పనిభూషణ మంగాచార్యులు, పద్మనాభచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, ఆంజనేయచార్యులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల అన్నదానం అభినందనీయం

● పబ్లిక్ క్లబ్ సెక్రెటరీ కొప్పుల వేణారెడ్డి, డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



స్నేహితులంతా ఒక్కటై మహాలయ అమావాస్య రోజున వెయ్యిమందికి అన్నదానం చేయడం అభినందనీయమని పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేనారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్‌లు అన్నారు. మహాలయ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక బ్లూసి కేఫ్ సమీపంలో గుండా వెంకన్న మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. అన్నదానం ఏర్పాటు చేసిన గుండా వెంకన్న మిత్ర బృందాన్ని వారు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాజా, సంతోషిమాత దేవాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మణపల్లి మురళీధర్, సుమన్ యువసేన అధ్యక్షులు గుండా వెంకన్న, గుండా వెంకన్న మిత్ర బృందం గోపారపు రాజు, బొల్లం సురేష్, రాము, సతీష్, రాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆజాద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు బైరు శైలేందర్, అభినయ్, పద్మ, రమేష్, బాలు గౌడ్, గండూరి రమేష్ పాల్గొన్నారు.

బతుకమ్మ ప్రదేశాల ఎంపికలో ఇష్టారాజ్యం !



● ప్రజల అసౌకర్యాన్ని పట్టించుకోని ప్రజాప్రతినిధులు

● అధిక నిధులు కేటాయించాలని దురుసుగా ప్రవర్తిస్తున్నారంటూ ఆరోపణలు

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాన్ని ప్రతిబింబించే అతి ముఖ్యమైన పండుగ బతుకమ్మ. అలాంటి బతుకమ్మ పండుగ నిర్వహనలో జిల్లా కేంద్రంలో కొందరు ప్రజాప్రతినిధుల ఇష్టారాజ్యంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. అధికారులపై దురుసుగా ప్రవర్తించే ధోరణి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బతుకమ్మ ఆడే ప్రదేశాల ఎంపికలో వారికి అవగాహన లేకపోవడం లేదా తమ వ్యక్తిగత ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవడం వల్ల సమస్యలు ఏర్పడుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. సాదారణంగా బతుకమ్మ పండుగను బహిరంగ ప్రదేశాలలో జరుపుతారు. కానీ ఇటీవల కొన్ని వార్డుల్లో, ప్రత్యేకించి చిన్న ప్రాంతాలలో మాత్రమే ఈ వేడుకలు జరగడం ప్రారంభమైంది. ఇంతకు ముందు ప్రధాన కూడళ్లలో, వీధుల్లో పెద్ద ఎత్తున ఈ పండుగను జరుపుకునేవారు. కానీ ఇప్పుడు గత ఆనవాయితీగా వస్తున్న ఆచారాన్ని పక్కనపెట్టి ఎక్కడ పడితే అక్కడ ఏర్పాటు చేస్తున్నారు. ఇది గాక వీటి కోసం భారీగా నిధులు కేటాయించాలని మున్సిపల్ అధికారులతో వాగ్వాదానికి దిగినట్టు తెలుస్తోంది. ఇందుకు గాను వార్డుకు రూ.50 వేలు కేటాయించాలంటూ ఇటీవలే జరిగిన కౌన్సిల్ సమావేశంలో కొందరు పాలక వర్గ సభ్యులు అధికారులను డిమాండ్ చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలోని కోర్టు చౌరస్తా నుండి వెంకటేశ్వరా దేవాలయం రోడ్, రైతూ బజారు చౌరస్తా, శంకర్ విలాస్ సెంటర్, యమ్మార్వో ఆఫీస్, సాయి బాబా గుడి తదితర ప్రాంతాలలో బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. ఈసారి మాత్రం పలువురు పాలక వర్గ సభ్యులు తమ స్వంతనిర్ణయంతో వేడుకలకు ప్రదేశాలను ఏర్పాటు చేయించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే బతుకమ్మ పండుగ నిర్వహించే ప్రాంతాల్లో మాత్రమే ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అధికారులు వారికి సమాధానం చెబుతున్న పట్టించుకోకుండా వారి పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు తెలిసింది.

ప్రజల సౌకర్యాలను పట్టించుకోని వైనం..

ప్రజాప్రతినిధులు తమ ఇష్టానుసారంగా పండుగ నిర్వహణకు ప్రదేశాలను కేటాయించడం వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నట్టు తెలుస్తోంది. పండుగకు సరైన ప్రదేశాలు, పారిశుధ్యం, రవాణా సౌకర్యాలు లేకుండా చిన్నచిన్న ప్రదేశాల్లో ఏర్పాటు చేయడం ప్రజలను ఇబ్బందుల్లో పడేస్తోంది. బతుకమ్మ పండుగను సమర్థవంతంగా నిర్వహించడానికి పాలకవర్గం, అధికారులు కలిసి పనిచేయాలి. కానీ ప్రజాప్రతినిధులు తమ స్వంత నిర్ణయాలతో ఎక్కడ పడితే అక్కడ ప్రదేశాలను కేటాయించడంతో పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బహిరంగ ప్రదేశాలు పండుగ సందడి లేకుండా బోసిపోయే అవకాశం ఉంది. ఇది ప్రజలకు ఇబ్బందిగా మారడం మాత్రమే కాకుండా బతుకమ్మ పండుగలో పాల్గొనే వారిపై ఆంక్షలు విధిస్తున్నట్లు కనపడుతోంది. పండుగ ప్రదేశాల ఎంపికలో సక్రమ పర్యవేక్షణ లేకపోవడం అధికారులపై దురుసుగా ప్రవర్తించడం, ప్రజా అవసరాలను పట్టించుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల సమస్యలు మరింత ఉధృతమవుతాయి.



అహింస, సత్యాగ్రహమే గాంధీ ఆయుధం



సూర్యాపేట కలెక్టరేట్

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

● జిల్లా వ్యాప్తంగా మహాత్మాగాంధీ జయంతి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

అహింస, సత్యాగ్రహమే గాంధీ ఆయుధాలని వాటి ద్వారానే స్వాతంత్రం సిద్ధించేలా పోరాడారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారతదేశానికి అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చిన మహా నాయకుడు, స్వాతంత్రం కోసం పోరాడి గెలిచిన మహనీయుడు గాంధీ అని కలెక్టర్ తెలిపారు. ఒక మనిషి పేరున ఇజం ఏర్పడటం గాంధీకే సాధ్యమైందన్నారు. వారి ఆశయ సాధనకు కృషిచేయాలని కోరారు. అలాగే మరొక మహానాయకుడు జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని దేశమంతా తెలిసేలా చేసిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కూడా ఈరోజు కావడం ఇద్దరు గొప్ప నాయకులు స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు మనం ఈరోజు స్మరించుకోవడం చాలా శుభకరమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో వివి అప్పారావు, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి లత, డి డబ్ల్యు నర్సింగరావు, డిపిఓ నారాయణరెడ్డి, టీఎన్జీవో సెక్రటరి దున్నా శ్యాం ,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు శకిలం రాజేశ్వరరావు, కోట గోపి, సవరాల సత్యనారాయణ పాల్గొన్నారు.

సూర్యాపేట: బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుండి తరిమికొట్టడానికి జరిగిన స్వాతంత్రోద్యమ పోరాటంలో మహాత్మా గాంధీజీ పాత్ర ఎంతో గొప్పదని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎంజి రోడ్‌లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఆయన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గొప్ప పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. మహాత్మా గాంధీ లాంటి ఆదర్శమూర్తినీ నేటి తరం యువత స్పూర్తిగా తీసుకోవాలన్నారు. శాంతి సత్యాగ్రహం అహింసలే ఆయుధాలుగా మహాత్మా గాంధీ భారత స్వరాజ్య సంగ్రామ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికారని తెలిపారు. ఆయన మార్గాన్ని అనుసరిస్తూ నవభారత నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

కోదాడరూరల్: మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రంథాలయాల్లో గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్రరావు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా వరవర రంగనాయక భాష నిలయం గ్రంథాలయం గణపవరం గ్రామంలో గాంధీ జయంతిని, లాల్ బహదూర్ శాస్త్రి 120వ జయంతిని గ్రంథాలయం వద్ద గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం వద్ద పౌరాణిక పద్య పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాబి శెట్టి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల



కోదాడ రూరల్

ఉపాధ్యక్షుడు ఈర్ల సీతారాంరెడ్డి,కుంటి గొర్ల నాగభూషణం, సింగారెడ్డి సుమన్ రెడ్డి, పాపిశెట్టి సత్యం, బొర్రా మధు,అం చూరి చిన్న వెంకటరెడ్డి, ఇర్లా లక్ష్మారెడ్డి, దేవాలయ చైర్మన్, పోశం ఏడుకొండలు, జాబిశెట్టి నాగప్రసాద్, వట్టె సీతారాములు, బండి కోటయ్య, సత్యం,బుచ్చాలు, రేపాకుల రామకృష్ణయ్య, కొండ చెన్నయ్య పాల్గొన్నారు.

అలాగే.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, సీనియర్ నాయకులు పైడిమర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో గాంధీపార్క్‌లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేదర లలిత, గట్ల కోటేశ్వరరావు, కర్ల సుందర్ బాబు, సుంకర అభిదర్ నాయుడు, మజాహర్, చలిగంటి వెంకట్, అబ్బు బకర్, గొర్రె రాజేష్ నిసార్ పాల్గొన్నారు.

కోదాడటౌన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మినారాయణ రెడ్డి మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు,మాజీ సర్పంచ్ పారా సీతయ్య,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బాల్ రెడ్డి,కౌన్సిలర్లు గుండపునేని నాగేశ్వరరావు,షాబుద్దీన్, గంధం యాదగిరి, కర్రీ సుబ్బారావు, నిరంజన్ రెడ్డి, బషీర్, బాగ్దాద్ ,పాలూరి సత్యనారాయణ, కంపాటి శ్రీను, సైదా నాయక్, ఎస్ ధని, పిడతల, శ్రీను పాల్గొన్నారు.

చిలుకూరు: దేశంలో ప్రతి ఒక్కరూ గాంధీ జయంతి నిర్వహించుకోవాలని చిలుకూరు ఎంపీడీవో గిరిబాబు అన్నారు. బుధవారం మండలంలోని శాఖ గ్రంథాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గరినే శేషగిరిరావు పుట్టపాక పిచ్చయ్య అంబాల వెంకటేశ్వర్లు లీడర్స్ ఫోరం అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు ఎడవల్లి పుల్లారావు ఎస్ కే సొందుమియా మాధవరపు లక్ష్మయ్య కైలాసపు ఏడుకొండలు పుట్టపాక అంజయ్య గుజ్జుల నర్సిరెడ్డి ఎస్. కె కన్నం సాహెబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు కండే వెంకటేశ్వర్లు, వంగవేటి వేణుగోపాలరావు, కొత్త సత్యనారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

తిరుమలగిరి: మండలంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మార్కెట్ యార్డులో గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సావని సోమేశ్ మాట్లాడారు. అనంతరం మాజీ అధ్యక్షులు జలగం రామచంద్రయ్య గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సావని సోమేశ్,కార్యదర్శి దేవులపల్లి గణేష్,కోశాధికారి ధరావత్ రమేష్,మాజీ అధ్యక్షులు జలగం రామచంద్రయ్య గౌడ్, మంద పద్మా రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, అయిత శ్రీనివాస్, గిరి గౌడ్ తదితర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నాగారం: మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం



కోదాడ టౌన్

ఘనంగా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రఘువీర్ రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మామునూరి ఐలయ్య ఎంపీ ఓ దా రా శ్రీనివాస్ రైటర్ శేఖర్ కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలో గ్రేటర్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు గేల్లీ సతీష్ కుమార్ మాట్లాడారు. ఈ



హుజూర్‌నగర్

కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, సుధా బ్యాంకు మేనేజర్, వాసవి క్లబ్ సెక్రటరీ ఇలింద్ర సురేష్, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, ముచ్చర్ల గోపాలకృష్ణ, తాటికొండ లక్ష్మణ్, పోలిశెట్టి వీరప్రసాద్, బూరుగు శంకర్ శ్రీరంగం ప్రసాద్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: మానసిక పరివర్తన సంస్కరణలకు వేదిక జైలు అని సీనియర్ సివిల్ జడ్జి జట్ట శ్యామ్ కుమార్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్థానిక సబ్ జైల్లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఖైదీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వ్యక్తిగత ప్రతిష్ట కొరకు దాడులకు పాల్పడి జైలు జీవితాన్ని అనుభవిస్తున్న వారి కుటుంబాలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. జూనియర్ సివిల్ జడ్జ్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ఆంగ్లేయులు వర్తకం కోసం మన దేశం వచ్చి దేశ సంపదను కొల్లగొట్టి ప్రజలను బానిసలుగా చేశారన్నారు. అనంతరం ఖైదీలకు పండ్లను పంపిణీ చేశారు. కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ చరమందరాజు ఎస్ఐ ముత్తయ్య ఏజిపి భానోత్ సురేష్ న్యాయవాదులు నగేష్ రాథోడ్ శంకర్ నాయక్ సంధ్య సబ్ జైల్ సూపరింటెంట్ మంగ్ తా కో సూపరింటెంట్ సైదా నాయక్ సీతయ్య న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నేరేడుచర్ల: గాంధీ జయంతి కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రమదాన కార్యక్రమం చేపట్టారు మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి సేఫ్టీ మిస్ యుర్ కింద బట్టలు, సబ్బులు, ఆయిల్ అందజేసి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అలక సరిత మున్సిపల్ కమిషనర్ ఎడవెల్లి అశోక్ రెడ్డి రెండో వార్డ్ కౌన్సిలర్ రణపంగ నాగయ్య ఆరో వార్డు కౌన్సిలర్ తాళ్లూరి సాయిరాం 9వ వార్డు కౌన్సిలర్ లలిత, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, శానిటేషన్ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: గాంధీజీ అనుసరించిన అహింస మార్గాన్ని యువత ఎంచుకోవాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ అన్నారు గాంధీ జయంతి సందర్భంగా రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీజీ 155 వ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నియోజకవర్గం అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య కార్యదర్శి చింతకాయల రాము సలికంటి జానయ్య సుబ్బారావు ఆకం కోటేశ్వరరావు గడ్డం నాగరాజు సోమ గాని బాలకృష్ణ చల్ల శ్రీను లింగయ్య సితారములు పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం



నవతెలంగాణ-చౌటుప్పల్

లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా జోన్ చైర్మెన్‌లయన్ నాంపల్లి రమేశ్‌గుప్త తల్లిదండ్రులు నాంపల్లి రాజయ్య-సావిత్రమ్మల జ్ఞాపకార్థంగా బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అమ్మానాన్నా అనాథాశ్రమంలో 600 మంది అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొసనంరాంరెడ్డి, కార్యదర్శి తిరందాసుజగన్, కోశాధికారి ఎమ్‌డి.అత్తార్‌పాషా, ట్రస్టు చైర్మెన్ దాచేపల్లి ప్రకాశ్‌గుప్తా, గోశిక కరుణాకర్, పోలోజు శ్రీనివాస్‌చారి,రాజు, డాక్టర్ అవ్వారు శ్రీనివాస్‌ప్రసాద్, బొబ్బిళ్ల మురళి, కామిశెట్టి చంద్రశేఖర్, సిలివేరు మంగయ్య, కాసుల వెంకటేశం,వనం రాజు పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాలలో స్కూల్‌అసిస్టెంట్‌గా మొదటి ర్యాంకు పొందిన చింతకిందిమురళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో, ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన చింతగింది మురళి హిందీ పండిట్ స్కూల్ అసిస్టెంట్‌గా యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రథమ ర్యాంకు సాధించారు. 44ఏండ్ల వయస్సులో అనేక కష్టాలు అనుభవించి ఉద్యోగం సాధించడం నేటి యువతకు ఎంతో ఆదర్శం. ఏడవ తరగతిలోనే మధ్యలో చదువు మానేసి, తర్వాత దూరవిద్యలో కొనసాగించి, ప్రైవేట్ పరిశ్రమలో కొద్ది జీతానికి చాలా ఏండ్లు పని చేసి అకుంటిత దీక్షతో డీఎస్సీ ఫలితాలలో జిల్లా మొదటి ర్యాంకుతో స్కూల్ అసిస్టెంట్‌గా సెలెక్ట్ కావడం ఎంతో గర్వకారణమని పలువురు ఆయన్ను అభినందించారు.



సామాజిక న్యాయంకోసం సమరం సాగిద్దాం

- కేవీపీఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

తరతరాలుగా కొనసాగుతున్న కులవివక్షకు వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం, కులనిర్మూలన కోసం సామాజిక న్యాయంకై సమరం సాగిస్తూ ఆర్థిక సమానత్వం కోసం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం తెలంగాణ తొలి రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండమడుగు నర్సింహ, జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణలు పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర కేవీపీఎస్ ఏర్పడి 26 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ సంఘం జెండాను జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం, సమానత్వం సాధించడానికి చారిత్రాత్మక అవసరంగా 1998 అక్టోబర్ 2న కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అంటరానితనం, కులవివక్ష రూపాల పై వందలాది గ్రామాల్లో వేలాది మంది కార్యకర్తలచే సర్వేలు, అధ్యయనాలు నిర్వహించి 128 రకాలకు పైగా కులవివక్ష రూపాలను గుర్తించి సమాజం ముందు పెట్టిందన్నారు.జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధించిన ఘన చరిత్ర తమ సంఘానికి ఉందన్నారు. 2004 నుండి 2013 వరకు దళిత, గిరిజనుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి దళిత, గిరిజన వాడలను అభివృద్ధికి ఖర్చు చేయడానికి చట్టం చేయాలని కేవీపీఎస్ అనేక సంఘాలను కలుపుకొని పోరాడి 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని సాధించామన్నారు.ఈ కార్యక్రమంలో దళితసంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టురామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్పంగశివలింగం, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు భాస్కర్‌నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కిషోర్, జిల్లా నాయకులు రాంబాబు పాల్గొన్నారు.



డీజేలు పెడితే చర్యలు తప్పవు

- ఎస్సై భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ శ్రీ సుధీర్‌బాబు ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారని ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఊరేగింపుల్లో డీజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారనానరు. ఈ నిబంధనలు, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే బీఎన్ఎస్ 223, 280, 292, 293, 324, బీఎన్ఎస్ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ వెల్లడించారన్నారు. నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే రూ.ఐదేండ్ల జైలుశిక్ష, రూ.లక్ష జరిమానా ఉంటుందని తెలిపారు.

కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కమలమ్మ మృతి



నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కమలమ్మ (80) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు.2001 నుండి 2006 వరకు గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఉత్తమ సేవలందించారు.మాజీ సర్పంచ్ కమలమ్మ భౌతిక కాయానికి తాజా మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుంటి మధుసూదన్ రెడ్డి, రాజపేట మాజీ జెడ్పీటీసీ భిక్షపతిగౌడ్,నాగిర్తి జనార్ధన్‌రెడ్డి, ఎంఈఎఫ్ జిల్లా ఇన్‌చార్జి ఇంజ మహేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంజ నరేష్ తదితరులు పూలమాలలేసి నివాళులర్పించారు. అంత్యక్రియలకు బంధుమిత్రులు, గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

క్రీడలు క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీస్తాయి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- యాదాద్రి ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్
- పాల్గొన్న పోలీసులు, విలేకరులు, ఆలయ ఉద్యోగులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

క్రీడలు ఉల్లాసంతో, ప్రేమ భావంతో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీస్తాయని రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో బుధవారం ముందుగా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ విభాగం నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో పోలీస్ విభాగం, మీడియా విభాగం, ఆలయ ఉద్యోగుల విభాగం వారితో కలిసి బీర్ల అయిలయ్య క్రికెట్ ఆడారు. గెలుపొందిన జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్, కంప్యూటర్ యుగంలో కూడా క్రీడలను ఇంకా బతికించుకొని, క్రీడల వల్ల శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం పెంపొందుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో యువత పక్కతోవలు పట్టకుండా, యువతను సన్మార్గంలో నడపాలంటే క్రీడలు తప్పకుండా అలవాటు చేయాలన్నారు.యువతను సన్మార్గంలో నడపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులకు క్రీడల పట్ల అవగాహన పెంచుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇలాంటి ఆటలు ద్వారా జాతీయస్థాయి క్రీడాకారులు తయారవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, మదర్‌డెయిరీ చైర్మెన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్, మదర్‌డెయిరీ డైరెక్టర్ కల్లేపల్లి శ్రీశైలం, ఏసీపీ రమేష్, సీఐ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



జంగయ్య యాదవ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఎల్లాంల జంగయ్య యాదవ్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభంఅనిల్‌కుమార్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బుధవారం పరామర్శించారు. కాగా ఆయన కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం జంగయ్యను పరామర్శించి, ధైర్యం చెప్పారు.ఏ ఆపద వచ్చినా తన పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిమినేటికృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పాశంశివానంద్, సీనియర్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు మట్ట బాలకిషన్‌గౌడ్, మట్ట శంకర్‌బాబు, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చుక్కస్వామి, బొల్లెపల్లి కొండల్ పాల్గొన్నారు.



లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దేశ రెండవ ప్రధాని ,లాల్ బహదూర్ శాస్త్రి గార్ల జయంతిని పురస్కరించుకొని ఆలేరు మండల కేంద్రంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్ర మంలో నందగంగేష్, వడ్డేమాన్‌నరేందర్, కామిటికారి కృష్ణ, బండెల సుభాష్, పూలహనుమంతు, ఎలుగల వెంకటేష్ పాల్గొన్నారు.





మూసీ ప్రక్షాళన చేసేందుకు రైతు సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈ నెల తేది 5 శనివారం జరిగే ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలోని మూసీనది పరివాహక ప్రాంత రైతుల సమావేశం కోసం నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌ను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర రోడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్,అధికార ప్రతినిధి నూక కిరణ్‌యాదవ్,డివిజన్ అధ్యక్షులు మంజులరెడ్డి, వేణుయాదవ్, శ్రీపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పంజాల జైపాల్‌రెడ్డి, గణేష్ నాయక్, కిరణ్, బద్రి, శివ, లోకేష్‌రెడ్డి, జెబి.గౌడ్ పాల్గొన్నారు.

చెరువులో పడి వృద్ధురాలు మృతి



నవతెలంగాణ-రామన్నపేట

అనుమానాస్పద స్థితిలో చెరువులో పడి ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని నిదాన్‌పల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన గోపగోని భారతమ్మ (70) మంగళవారం ఇంటి నుండి బయటకు వెళ్ళింది. బుధవారం ఉదయం గ్రామ పరిధిలోని చెరువులో శవమై కనిపించింది.మృతురాలి కూతురు బత్తిని కళమ్మ మా అమ్మ మరణం పై మాకు అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు దర్యాప్తు చేశారు.



హయగ్రీవ దేవాలయంలో వృక్షో రక్షతి రక్షిత: కార్యక్రమం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీహయగ్రీవ దేవాలయం ఆధ్వర్యంలో వృక్షో రక్షిత రక్షితః కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ అవార్డు గ్రహీతలు వనజీవి రామయ్య, హనుమంతరావు,ప్రభుత్వ విప్ బీర్లఐలయ్య, ప్రపంచ అవార్డుగ్రహీతలు లిమ్స్ అధినేతలు డాక్టర్ మార్కండేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హయగ్రీవ దేవాలయంలో 27 నక్షత్రాలకు సంబంధించిన 27వృక్షాలు నాటిన కార్యక్రమంలో బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.నక్షత్రవనంలో ఒకేసారి 27 నక్షత్రముల వృక్షములు నాటినందున అండర్ స్టేట్ లెవెల్ రికార్డు కేటగిరీలో ఐఎస్ఓ సర్టిఫైడ్ సంస్థ ప్రశంసాపత్రాలను నల్లంధిఘళ్ లక్ష్మీ నర్సింహాచార్యులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ భాస్కరరావు, మదర్‌డెయిరీ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, వంశీ ఆర్ట్ అధినేత వంశీ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

చౌటుప్పల్‌రూరల్: చౌటుప్పల్ మండలంలోని రైతులు ట్రిబుల్‌ఆర్ బాధితులు గురువారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ఇందిరాపార్క్ చౌక్ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.చౌటుప్పల్ మండలంలో నేలపట్ల, కుంట్లగూడెం, సింగరాయచెరువు, మందోల్లగూడెం, చౌటుప్పల్, తంగడపల్లి, చింతలగూడెం, దామెర గ్రామాల రైతులు ఆర్‌ఆర్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులు, ప్లాట్లు బాధితులు చలో ఇందిరాపార్క్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు.

రాజపేట : రాజపేట మండలం బేగంపేట గ్రామంలో హెరిటేజ్ పాలకేంద్రంలో గ్రామ రైతులకు సహాయంగా బుధవారం మంత్రాల సుమన్ పాలక్యాన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు బోడపట్ల బీరప్ప, చిగుర్ల లింగం,గౌర వినయ్‌కుమార్, మూలనరేందర్, బి.అశోక్, చిగుర్ల ప్రదీప్ పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జే.చంద్రారెడ్డి, మందుగుల బాలకృష్ణ,కొండ్రెడ్డి నర్సింహ, కరటోత్ రమేష్,చిలుకూరి శ్రీనివాసులు, ఉప్పల నాగరాజు,చిలువేరు శంకర్, గునిగంటి రాజ,రేవనపల్లి గోపాలు, రేవనపల్లి భిక్షపతి,ఉప్పల వెంకటేష్, గార్లపాటి వెంకటేశం,బల్గూరి శివ,రాసమల్ల గాలయ్య,ఏపూరి శివయ్య,ఎర్రోళ్ల ముత్తయ్య, జక్కా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో కలెక్టర్ హనుమంత్ కే జెండగే మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక



చౌటుప్పల్‌లో...

సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వాహక అధికారి శోభారాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి నిర్వహించారు.ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ముందు గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో గాంధీ జయంతి వేడుకలు పంచాయతీ కార్యదర్శులు నిర్వహించారు. ఉపాధి హామీ ప్రణాళికలు కొరకు గ్రామసభ స్వచ్ఛత సేవ కార్యక్రమంలో శ్రమదానము, గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీఓ దినాకర్, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం సింగిల్విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చిన్నకొండూరు మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి సొసైటీ కార్యదర్శి రమేష్ రైతులు రాంరెడ్డి,రామలింగం, సందగళ్ళ మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

రామన్నపేట: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లాల్ బహదూర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భూక్యాయాకుబ్‌నాయక్, బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మాగాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మండలంలోని ఉత్తటూర్ గ్రామంలో సాయి కృష్ణ షాపింగ్ మాల్ యజమాని శివకోటి యాదగిరి గ్రామంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త శివకోటి రాము, మాజీ సర్పంచులు జెట్టి బాల మల్లయ్య కోళ్ల స్వామి, పబ్బు భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: రాజపేట మండలకేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజాపేట మండల ఆర్యవైశ్య యువజన విభాగమ అధ్యక్షులు నంగునూరు రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి నారికేల సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో రజకసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టుతిరుమల్లేశ్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి, బీర్రు సుదర్శన్, బీసీ సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్, బీజేపీ మండలఅధ్యక్షులు దాచేపలి రాజు, దాచేపల్లి శ్రీనివాసులు, రేగు సిద్ధులు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జస్వంత్, మహమ్మద్ ఉస్మాన్, నమిల నరేష్ గౌడ్, కానుగంటి భాను, మాశెట్టి శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, పుల్లూరు శ్రీనివాసులు, బెజగం శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, బుడమ సత్యనారాయణ, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, బెజుగం చంద్రశేఖర్, గౌటే లక్ష్మణ్, కూతురు లింగం, జర్నలిస్టు, ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు బీర్రు శ్రీనివాసులు, గ్రామపంచాయతీ సిబ్బంది మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : తెలుగుదేశం ఆలేరు ఇన్‌చార్జి రేగు బాలనర్సయ్య ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు మచ్చనర్సింహాగౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు దుర్గపతి కృష్ణ, శేషగిరిరావు, వల్లాల నర్సింహాయాదవ్, రాజాసింగ్, మహిళా నాయకురాలు గుజ్జనిర్మల, ఆకుల పద్మ, బొంధువుల అండాలు, మహేశ్వరి సత్తమ్మ పాల్గొన్నారు.

రాజపేట : రాజాపేటలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ కిషన్, ఇతర కార్యాలయ అధికారులు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను కాంగ్రెస్‌ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డిలు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



భువనగిరిలో...

కాంగ్రెస్‌బ్లాక్, మున్సిపల్, మండల అధ్యక్షులు ఆకులఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, నాయకులు బొబ్బిళ్ల మురళి, బొడిగె బాలకృష్ణగౌడ్, ఎమ్‌డి.ఖయ్యుమ్, నల్ల నర్సింహా, ఆవుల యేసు, సాతిరి రమేశ్, ఎమ్‌డి.ఎజాస్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు.గాంధీ విగ్రహానికి మంచికంటి భాస్కర్‌గుప్త, సోమవరపు సత్తయ్యగుప్తలు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల, పట్టణ అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్, పాలడుగు వెంకటేశం, తడకమల్ల శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, కామిశెట్టి భాస్కర్, ఊర కృష్ణమూర్తి, గుండ్ల యాదయ్య, నీల రమేశ్, నాంపల్లి రమేశ్, వెంకటేశం పాల్గొన్నారు.

మోత్కూర్ : మోత్కూరు పురపాలక సంఘ పరిధిలో పాత బస్టాండ్, భువనగిరి రోడ్డుకు వున్నా గాంధీ విగ్రహాలకు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్యగిరి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య పాటు ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ బొల్లేపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.



రామన్నపేటలో...

ఆరోగ్యం బాగుండాలంటే పరిసరాలు బాగుండాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆరోగ్యం బాగుండాలంటే పరిసరాలు బాగుండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు పేర్కొన్నారు. బుధవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టు ప్రాంగణంలో కోర్టు పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడారు. స్వచ్ఛభారత్ రోజే కాకుండా ప్రతిరోజు మన పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి సంపూర్ణ ఆనంద్, మహిళా కోర్టు న్యాయమూర్తి కవిత, రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి రోజారమణి, ఇతర జడ్జిలు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. వెంకట్ రెడ్డి, లింగయ్య గౌడ్, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాతంగి వీరబాబు, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

'ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం'

నవతెలంగాణ-చిలుకూరు

దేశంలో రైతులకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని కాంగ్రెస్ మండల రైతు సంఘం అధ్యక్షులు అలస కాని వెంకటయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని దోసుకు తిన్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే సొందుమియా ఎడవల్లి పుల్లారావు గ్రంథాలయం మాజీ అధ్యక్షులు గరినే శేషగిరిరావు కొల్లు నాగయ్య నెల్లూరు నాగేశ్వరరావు సిరాపురపు బిక్షం పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ మహనీయుడు



- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహాత్మా గాంధీ మహనీయుడు అని శాసనమండలి చైర్మెన్‌గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో మహాత్మా గాంధీ గుడి నిర్మాణం చేసి పదేండ్లు పూర్తియిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పల్నాడు జిల్లాకు చెందిన భక్తులు బహుకరించిన వెండి కిరీటం ను మహాత్మా గాంధీ విగ్రహానికి కిరీటధారణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా చారిటబుల్ ట్రస్ట్ చీఫ్ డాక్టర్ సీత, ముఖ్య సలహాదారులు జోగినేపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటం వెంకటేశం, వనమా వెంకటేశ్వర్లు, పొలాగోని స్వామి, పల్లపు బుద్ధుడు, కోనేటి యాదగిరి , ఆర్యవైశ్య సంఘం నాయకులు కలకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.



'ఏడు కోలల బాయి' పుస్తకం ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల

ప్రముఖ కవి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి రచించిన ఏడు కోలలబాయి పుస్తకాన్ని మండలంలోని వట్టిమర్తి గ్రామంలో బుధవారం మాజీ వార్డు సభ్యురాలు సిరిపంగి భాగ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సృజన సాహితీ సంస్థ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ మాట్లాడుతూ ప్రజల కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన నర్రా రాఘవరెడ్డి కి పుస్తకాన్ని అంకితం ఇవ్వడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత ప్రముఖ కవి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, నర్రా ఫౌండేషన్ వ్యవస్థాపకులు నర్రా సుఖేందర్ రెడ్డి, కాసుల ఆంజనేయులు, వనమా వెంకటేశ్వర్లు, సిలివేరు నరసింహ ,నిమ్మల భీమార్జున్ రెడ్డి ,జిట్ట నాగేష్, శీల రాజయ్య, మేడి హరికృష్ణ ,ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుల వివక్షకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కుల వివక్ష వ్యతిరేకంగా కేవీపీఎస్ పోరాటాలు చేస్తున్నదని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేముడాల పరుశురాములు చెప్పారు. ఆ సంఘ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక వినోబా నగర్ లో జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తె సంఘంజిల్లా కమిటీ సభ్యులు బొంగరాల వెంకటయ్య, దైద దేవయ్య, బొల్లంపల్లి పాపారావు, దైద జనార్ధన్, బొల్లంపల్లి రవి,సీనియర్ నాయకులు ఆకారపు రాములు, సోషల్ మీడియా నాయకులు పల్లా బిక్షం నాయకులు దైద శీను పాక పిచ్చయ్య, దైద ఉమేష్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : వివక్ష లేని సమ సమాజ నిర్మాణం కోసం కేవీపీఎస్ పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వంటేపాక కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యంగా 26 సంవత్సరాల క్రితం కేవీపీఎస్ ఆవిర్భావం జరిగిందన్నారు. నాటినుండి నేటి వరకు ఎన్నో పోరాటాలను చేసి ఎస్సీ, ఎస్టీ పున్నయ్య కమిషన్ ఏర్పాటు కోసం కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వంటే పాక వెంకటేశ్వర్లు, ఏర్పుల నరేష్, గాదరి అంజయ్య, జమదగ్ని, ఎల్లయ్య ఆదిమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సురేష్‌కు డాక్టరేట్ పట్టా

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పేదరికం నుంచి ఉన్నత జీవితంవైపు నడిపింపేది విద్య ఒక్కటే అన్నది అక్షర సత్యం. ఆ సత్యాన్ని నిరూపిస్తూ ఒక మారుమూల తండ నుంచి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టా పొందేవరకు ఎదిగి నలుగురికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు ఆ యువకుడు. మిర్యాలగూడ మండలం లావుడితండా గ్రామానికి చెందిన లావుడి సురేష్ మొదటినుంచి చదువులపై ఆసక్తి కలిగి ఉండేవాడు. ప్రభుత్వ పాఠశాలలోనే చదవి తానకున్న ఆర్థిక పరిస్థితులకు వెరవక ఎక్కడా చదువును నిలుపుదల చెయ్యకుండా ఉన్నత చదువులవైపు అడుగులు వేశాడు. ఫలితంగా పేరేన్నికగన్న హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకొనే స్థాయికి ఎదిగాడు. స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లోని హెల్త్ సైన్సెస్ విభాగంలో ప్రొఫెసర్ బి.ఆర్. శ్యామన్న ఆధ్వర్యంలో సురేష్ చేసిన పరిశోధనల కృషిని గుర్తించి యూనివర్సిటీ 24వ కాన్వకేషన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా ఇటీవల డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా లావుడి సురేష్ మాట్లాడుతూ సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపేది విద్య మాత్రమే అని తల్లిదండ్రులు, గురువులు చేసిన మార్గనిర్దేశం ద్వారానే ఈ స్థాయికి చేరుకున్నట్లు తెలిపారు. సురేష్ ప్రస్తుతం మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం, తోటి అధ్యాపక బృందం, విద్యార్థులు,బంజారా ఉద్యోగుల సంఘం శుభాకాంక్షలు తెలియజేశారు.



బచపన్ అకడమిక్ హై స్కూల్లో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డులో ఉన్న బచపన్ అకాడమిక్ హైస్కూల్లో బతుకమ్మ , దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ నూరుద్దీన్ మాట్లాడుతూ మన తెలుగువారి సంస్కృతి సాంప్రదా యాలను భావితరాలకు తెలియజే చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కల్చరల్ ప్రోగ్రామ్స్ ను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధిక,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీల అమలుకు ప్రజలు ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి



నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కోసం గ్రామీణ ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు.మండలంలోని దుబ్బాక గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ పదవ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో అనేక వాగ్దానాలు ఇచ్చి సంవత్సరం కావస్తున్నా హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఆసరాపెన్షన్లు, రైతు భరోసా, పండించిన పంటపై బోనస్ అనేక అంశాలపై ఇప్పటికి స్పష్టత ఇవ్వకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారన్నారు.ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించి చేతులు దులుపుకున్నారే తప్ప ఆచరణలో పెట్టలేదని విమర్శించారు.ఆసరా పెన్షన్స్ నూతన దరఖాస్తులు రాక సంవత్సరం గడుస్తుందని, అనేకమందికి రేషన్ కార్డు లేక ప్రభుత్వ పథకాలకు అర్హత కోల్పోతున్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇప్పటివకు అమలు చేయడం లేదని విమర్శించారు.అనంతరం పార్టీ గ్రామశాఖ నూతన కార్యదర్శిగా గుండాల ప్రసాద్, సహాయ కార్యదర్శిగా కంబాలపల్లి మత్స్యగిరిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు మామిడి వెంకట్‌రెడ్డి, గొరిగే సోములు, మేడి గణేష్, మాజీ ఉపసర్పంచ్ గుండాల భిక్షం, గుండాలసుందర్, దేవులపల్లి, భిక్షంరెడ్డి, నర్సింహ, గుండాల నరేష్, గట్టు మహేష్, పుట్టల ఉదయ్ కుమార్, కంబాలపల్లి శ్రీశైలం, మత్స్యగిరి, పుట్టల పవన్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక రూపంలో బతుకమ్మ పాటలు అభినందనీయం



- ఎస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ గుంటకండ్ల సునీత, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబే బతుకమ్మ పాటలను పుస్తకరూపంలో ప్రచురించడం అభినందనీయమని ఎస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత అన్నారు. వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం ప్రచురించిన బతుకమ్మ పాటల పుస్తకాన్ని బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మహిళలతో కలిసి ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుతం సీడీలు సెల్ఫోన్లో పాటలు వస్తుండడంతో పుస్తకాలు కనుమరుగయ్యాయని అన్నారు. ఈ బతుకమ్మ పాటల పుస్తకాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు బతుకమ్మ పాటలు ఎంతో అవసరమని చెప్పారు. అలాంటి పాటల పుస్తకాన్ని జిల్లా కేంద్రంలో రూపొందించి ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్పర్సన్ ఉప్పల లలిత ఆనంద్, మహిళ నాయకురాలు మొరిశెట్టి సంధ్యారాణి, గండూరి పావని, నిమ్మల స్రవంతి, సల్మా మస్తాన్, విజయ, వల్దాస్ సౌమ్య, బచ్చు నీరజ తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



నవతెలంగాణ-దేవరకొండ

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊడిగం చేస్తు, పేదలను విస్మరిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య విమర్శించారు.బుదవారం నేరేడుకొమ్ము మండలంలోని పేర్వాల, కేతపల్లి గ్రామాలలో జరిగిన ఆ పార్టీ మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినబీజేపీ ,కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నాయన్నారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు.రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు .అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలక సంవత్సరానికి 12 వేల రూపాయలు , అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, విద్యా ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ హామీని సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు.అనంతరం పేర్వాల గ్రామ శాఖ కార్యదర్శిగా ఎడ్ల కాశయ్య, కేతపల్లి గ్రామ కార్యదర్శిగా మూడవత్ జమురు నాయక్ ఎన్నికయ్యారు. ఈ మహాసభలలో పార్టీ మండల కార్యదర్శి నాగటి నాగరాజు, ఎడ్ల కాశయ్య, టి. ధనయ్య, వెంకటయ్య, ఇందిరా. లక్ష్మమ్మ మూడవత్ జమురు నాయక్, కేతావత్ దర్గా నాయక్, మూడవత్ వానిమీ బాయ్, చంద్రు నాయక్. లాలూ నాయక్ ,లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థికసాయం అందించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెల్ల రేషన్‌కార్డులున్న అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలను ప్రభుత్వం ఆర్థికసాయం అందజేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం.ఎ.ఎక్బాల్ కోరారు. ఆలేరు పురపాలక సంఘంలో బుధవారం సిల్క్‌నగర్,క్రాంతి నగర్‌లోని సీపీఐ(ఎం) సబ్ శాఖా సమావేశం కటకం సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15ఏండ్లుగా తెల్ల రేషన్‌కార్డు నోచుకోలేని నిరుపేదలు ఉన్నారన్నారు. వివాహ అనంతరం కుటుంబాలను ఏర్పరచుకున్న, కుటుంబాలను గుర్తించి, తెల్ల రేషన్‌కార్డులను ప్రభుత్వం అందజేయాలన్నారు.ఈ మహాసభలో నూతన కార్యదర్శిగా రాజేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ నాయకులు మొరిగాడి రమేష్, ఘనగాని మల్లేష్, కటకంసుదర్శన్, కందగట్లశ్రీను,బోనగిరి గణేష్, ఎక్కాల్‌దేవి భాస్కర్, ఎండి.మతిన్, ఎండి.ఆమీర్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మునగాల

మండలంలోని కొక్కిరేణి గ్రామంలో బుధవారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు జండా ఆవిష్కరించి మాట్లాడారు. 1998 అక్టోబర్ 2న కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆవిర్భవించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 2 నుండి 5 వరకు కెవిపిఎస్ జెండాలను ఆవిష్కరిస్తూ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత యువజన సంఘాల నాయకులు రావుల పెంట బ్రహ్మం. వట్టేపు చిన్న సైదులు, బాబు,పవన్ శ్రీకాంత్, శ్రీను, పాషా పాల్గొన్నారు.



ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి

నవతెలంగాణ-గరిడేపల్లి

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కల్మ ల్ చెరువు గ్రామంలో గొర్ల కాపరి ఆవిర బోయిన వెంకన్న (50) తన పొలం వద్ద గడ్డిమోపులు ట్రాక్టర్ కల్టివేటర్‌పై వేసుకొని ఎత్తైన డొంక ఎక్కే సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టరు మూడు పల్టీలు కొట్టి బోల్తా పడింది. ట్రాక్టర్‌లో ఇరుక్కుపోయిన వెంకన్న అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య ఒక కుమార్తె ఉన్నారు.

మండల అభ్యర్థికి డీఎస్సీలో జిల్లా ఫస్ట్ ర్యాక్

నవతెలంగాణ-అర్వపల్లి



సెప్టెంబర్ 30న ప్రకటించిన డీఎస్సి ఫలితాల్లో మండలంలోని వేల్పుచర్ల గ్రామానికి చెందిన చెరుకు నాగేందర్ ఫిజికల్ డైరెక్టర్(స్కూల్ అసిస్టెంట్) విభాగంలో జిల్లాలో ఉన్న ఒకే ఒక్క పోస్టుకు ఎంపికయ్యాడు. నాగేందర్ ఎంపిఈడి ట్రైనింగ్ పూర్తి చేసి ప్రభుత్వం ఉద్యోగ వేటలో ఉన్న అతను ప్రభుత్వం ఆగష్టు 5న పరీక్ష రాశాడు. అట్టి పోస్టుకి 63 మార్కులతో టాపర్ గా నిలిచి సూర్యాపేట జిల్లాలో ఉన్న ఒకే ఒకటి పోస్టుకు నెంబర్ ర్యాంక్ సాధించడంతో ఎంపికయ్యారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బాలికలకు గాయాలు

నవతెలంగాణ-గరిడేపల్లి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బాలికలకు గాయాలైన ఘటన మండలంలోని ఎల్బీనగర్‌లో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎల్బీనగర్ శివారులో గానుగు బండ గ్రామానికి చెందిన ఈగ మేఘన, నేరేడుచర్లకి చెందిన నక్క సాయిశ్రీ ఇద్దరూ స్కూటీపై గరిడేపల్లి నుండి నేరేడుచర్ల వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. మేఘనకు తీవ్ర గాయాలు కాగా నక్క సాయిశ్రీ కి స్వల్ప గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తన సిబ్బందితో ఘటనా ప్రదేశానికి చేరుకొని గాయాలైన బాలికలను 108 వాహనంలో హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ ఆపకుండా వెళ్ళటంతో స్థానికులు వెంబడించి పట్టుకొని నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

చౌటుప్పల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

చౌటుప్పల్:చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి, లింగోజిగూడెం, తాళ్లసింగారం, లక్కారం, లింగారెడ్డిగూడెం, చౌటుప్పల్ పట్టణకేంద్రంలో బుధవారం ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహిళలు తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పురవీధుల్లో పెట్టి బతుకమ్మ ఆడిపాడారు.

బహుజన బతుకమ్మ ఉత్సవం కాదు.. మహోద్యమం

- అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య చైర్మెన్ విమలక్క

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

బహుజన బతుకమ్మ ఉత్సవమే కాదని.. మహోద్యమమని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య చైర్మెన్ విమలక్క అన్నారు.బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా మంచుప్పల వెళ్తున్న అరుణోదయ సాంస్కృతిక బృందం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రావు విగ్రహం వద్ద ప్రజాసంఘాలు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా, పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు, ,బతుకమ్మను బతికిచ్చుకునేందుకు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఈసంవత్సరం మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ స్త్రీలు గౌరవంగా జీవించే హక్కును చాటిచెబుత్ను బహుజన బతుకమ్మ ఈరోజు నుండి పదవ తేదీ వరకు బహుజన బతుకమ్మను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక రాష్ట్ర కమిటీ సభ్యులు భాస్కర్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పొత్నక్ ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్ వెంకట్ నర్సింగ్ నాయక్, పడిగెల ప్రదీప్, నాయకులు రాజేష్‌నాయక్, రాజునాయక్, సురుపంగ శివలింగం,ఇటుకల దేవేందర్ మాదిగ, కుతాడి సురేష్, కొత్త నర్సింహ స్వామి,మాటూరి అశోక్, , కర్తాల శ్రీనివాస్, అందే సాయి, లాయక్ అహ్మద్, కొత్త బాలరాజ్ పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | అక్టోబర్ 03 , 2024 | www.navatelangana.com

రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండలంలోని గుజ్జ,లింగంవారిగూడెం అంతర్గత రోడ్డును బుధవారం గుజ్జ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మట్టి పోసి తాతకాలిక మరమ్మతు పనులు చేపట్టారు. గుంతలు పడ్డ రోడ్డును మరమ్మతులు చేపట్టడంతో సమీప రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.రోడ్డు మరమ్మతుపనులు చేపట్టిన వారిలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మాజీఎంపీటీసీ వెలిజాల రామచంద్రం,మాజీ మండల కమిటీ ఉపాధ్యక్షులు ఎర్ర వెంకటేశం, నాయకులు నర్రి జగదీష్, పి.భాస్కర్, ఎర్ర సైదులు, గంగాదేవి సైదులు,చాపల రాజు, నర్రి నర్సింహ తదితరులు ఉన్నారు.

హరీష్ రావును, మర్యాదపూర్వకంగా కలిసిన గొల్లూరి అంజయ్య

నవతెలంగాణ-రాజపేట



బీఆర్ఎస్ డైనమిక్ లీడర్ మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావును రాజపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య బుధవారం హైదరాబాదులోని బండారి లక్ష్మారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భూపతి బాలరాజు, రామచందర్, బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్‌లో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



గట్టుపల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలుఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం గట్టుప్పల మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గట్టుపల మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసు,ఆరోగ్యశాఖ,వ్యవసాయ కార్యాలయం,విద్యుత్ కార్యాలయం, మండల పశు వైద్యశాల కార్యాలయం,తదితర సమస్యలతో మండల కేంద్రం పూర్తిస్థాయిలో నడవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ చూపి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. గట్టుపల్ పోలీస్ స్టేషన్ కు పూర్తిస్థాయి అధికారులు ఇవ్వాలని, సిబ్బందిని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.మండల వ్యాప్తంగా లింకు రోడ్ల సమస్యలు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామనిమాటలకే పరిమితమైంది40 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదని విమర్శించారు. ఎలాంటి షరతులు లేకుండారైతులందరికీరెండు లక్షల రుణమాఫీ డిమాండ్ చేశారు. ఈనెల15న గట్టుప్పల పార్టీ మండల మహాసభ జరుగుతుందని, ఈ మహాసభకుఅందరూ హాజరు కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, గట్టుప్పల మండల కార్యదర్శికర్నాటి మల్లేశం, చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, మండల కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్, కర్నాటి సుధాకర్, అచ్చినశ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, ఖమ్మం రాములు, కక్కునూరి నాగేష్, టేకుమెట్ల కృష్ణ, బండ లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పూలవనమైన ఆలేరు మార్కెట్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఎంగిలిపూల బతుకమ్మ పండగ వేడుకల సందర్భంగా ఆలేరు మెయిన్ రోడ్డు, రైల్వే గేట్, బస్టాండ్ వద్ద పూలు రాశులుగా పోసి అమ్మకందారులు విక్రయించడంతో మార్కెట్ కళకళలాడింది. మంగళవారం మధ్యాహ్నం నుండే మండలంలోని వివిధ గ్రామాల నుండి మహిళలు గంపలలో పట్టణమంతా తిరుగుతూ పూలు విక్రయించారు.గ్రామీణ నిరుపేద మహిళలు పురుషులు, పూలని సేకరించి ఆలేరు పట్టణంలో విక్రయిస్తారు. పూలఅమ్మకందారులకు ఉపాధి లభిస్తుంది. గంగా ఎంగిలిపూలు,బతుకమ్మ పండగల సందర్భంగా దాదాపు వారం రోజులపాటు పూలు సేకరించి విక్రయిస్తారు.పూలు అమ్మే వరకు వాడిపోకుండా భద్రపరుస్తారు. తంగేడు,గునుగు, చామంతి, బంతి, పట్టుకుచ్చు పువ్వులు, సన్న జాజిపూలు, కనకాంబరాలు, మందార పూలు తో పాటు అడవిలో దొరికే పలు రకాల పూలను సేకరించి బుధవారం విక్రయించారు. ఒక్కొక్క కట్ట 50 రూపాయల నుండి 100 రూపాయలు పలికింది. కిలో పూలు 100 రూపాయల నుండి 150,200 వివిధ రకాల పూలు వాటి డిమాండ్ల ను బట్టి విక్రయించారు. పట్టణమంతా పూల షాపులు ఏర్పడడంతో కోలాహలంగా మారింది. పూల వనమైంది.

గాంధీజీ..పాలకులకు జ్ఞానోదయం కలిగించు

- చేతనే సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంజి మురళీధర్
- జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



రాట్నం వడికి, ఖద్దరు ధరించి చేనేత ప్రాధాన్యత వివరించిన గాంధీజీ ఆశయాలను విస్మరిస్తున్న నేటి పాలకులకు జ్ఞానోదయం కలిగించాలని తెలంగాణ చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ గాంధీజీని వేడుకున్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రామగిరి లోని ఆయన విగ్రహానికి నూలు చిట్టెల దండ వేసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో రాట్నం వడికి చేనేత వస్త్రాలు ధరించి ప్రజలను ధరించమని కోరిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. నేటి పాలకుల విధానాల వలన వస్త్రాలు అమ్ముడుపోక చేనేత కార్మికులకు పని లేక అప్పుల పాలై జరుగుతున్న ఆత్మహత్యలను నివారించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు. చేనేత మిత్ర ,త్రిఫ్టు పండు, చేనేత బీమా గత ప్రభుత్వం ఆపివేసిందని దాన్ని కొనసాగించాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరుసార్లు చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని ,కమిషనర్ శైలజ రామయ్యర్ వివిధ అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అధికారులు మంత్రులు చేనేత సంఘాలతో చర్చలు జరిపి నిధులు కేటాయించి గత పథకాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. కార్మికుల సంక్షేమం ఉపాధి అవకాశాల పెంపు కోసం కృషి చేయాలని లేనియెడల తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీరంగం, జిల్లా నాయకులు గడ్డం దశరథ, దేవాదినం, ఏల శ్రీనివాస్, గంజి బిక్షయ్య, రాములు, రాపోల్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా గ్రామ సభ



నవతెలంగాణ-కోదాదరూరల్

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయావరణంలో ఏర్పాటు చేసిన గ్రామసభ పది అంశాలపై మాట్లాడుతూ అధికారులను ప్రశ్నించారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలను కార్యదర్శులు ప్రత్యేక అధికారుల అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు నాయకులు మాట్లాడుతూ గ్రామ సభ ఉందని ఉపాధిహామీ మేట్లకు ఎందుకు తెలపలేదని, ఎందుకు రోడ్డుకు ఆనుకొని మొక్కలు వేస్తున్నారని ప్రశ్నించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ గ్రామంలో అక్కడక్కడ మురుకు కుంటలు ఉన్నాయని వాటి సమీపంలో నివసించే వారికి డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి రోగాలకు గురయ్యారని తెలిపారు. అధికారులు ఇప్పటికీ కూడా అపోజిషన్ పార్టీ నాయకులకి పనులు చేస్తున్నారని వారు చెప్పిన మాట వింటున్నారే తప్ప తాము తీసుకువచ్చిన పనులు ఏమి చేయడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి,కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈర్ల నరసింహారెడ్డి, కుక్కడపు నాగరాజు, ఓరుగంటి రామకృష్ణారెడ్డి, కుక్కడపు సైదులు, కాజా మేస్త్రి,యరగాని శేషు, బహుద్దీన్, కార్యదర్శి అమీదా బేగం పాల్గొన్నారు.

పులిచింతల ప్రాజెక్టు బ్రిడ్జిపై మొసలి ప్రత్యక్షం

నవతెలంగాణ-చింతలపాలెం



పులిచింతల ప్రాజెక్టు బ్రిడ్జిపై మొసలి ప్రత్యక్షమైన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు దాన్ని వీడియోలు, ఫొటోలు తీశారు. గతంలో కురిసిన వర్షాలకు భారిగావరద పోటేత్తడంతో పులిచింతల ప్రాజెక్టు వరద ప్రవాహం, నాగార్జున సాగర్ నీళ్ల రావడం వల్ల పొలాల్లో, వాగుల్లో మొసళ్ల, వాటి పిల్లలు కనిపిస్తున్నాయని, అదేవిధంగా బ్రిడ్జిపై కూడా రాత్రి పెద్ద ముసలి కనిపించినట్లు స్థానికులు తెలిపారు. మొసల్లు, పులిచింతల ప్రాజెక్టు వద్ద ఇంకా ఎక్కువ సంఖ్యలో మొసల్లు ఉండవచ్చని పర్యాటకులు నీటిలోకి దిగవద్దని, హెచ్చరించారు. ప్రస్తుతం గుడ్లు పెట్టే సీజన్ కావడంతో భారీ మొసలి బయటకు వచ్చిందని, సాధారణ సమయంలో మొసళ్ళు ఎవరికి హాని చేయకపోయినా, గుడ్లు పెట్టే సమయంలో కోపంతో దాడికి యత్నిస్తాయని కాబట్టి ఎవరైనా మొసళ్లను గమనిస్తే దూరంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు హెచ్చరిస్తున్నారు. సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్న వీడియోలో కనిపించిన మొసలి కృష్ణా నదిలోకి వెళ్లిన మళ్లీ బయటకు వచ్చే అవకాశం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక జారీ చేశారు. అధికారులు హెచ్చరిస్తున్నారు.

అనాథ పిల్లలకు శ్రీచైతన్యహైస్కూల్ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలకేంద్రానికి చెందిన శ్రీ చైతన్య హైస్కూల్ చెందిన 2008-2009, 2001-2009 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్‌లో ఉన్న చారుమతి చైల్డ్ కేర్ అనాథ విద్యార్థులకు దసరా పండుగను పురస్కరించుకొని కొత్త బట్టలను మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిలను పురస్కరించుకొని బుధవారం విద్యార్థులకు భోజనం పెట్టి కొత్త బట్టలను అందజేశారు.ఈ సందర్భంగా ఎర్ర వెంకటేష్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ ఉంటున్న అనాథ పిల్లలను చూసి ఏదైనా సహాయ సహకారం అందించాలని ఉద్దేశంతో మిత్రుల సహకారంతో ఈ సహకార అందించామని ఇది నిరంతరం అందించడానికి కార్యచరణ రూపొందిస్తున్నామన్నారు. సహాయసహకారాలు అందించిన స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఇన్‌చార్జి నాగసేనారెడ్డి, స్టూడెంట్స్ రాంరెడ్డి, శ్రీను, రాజేష్ పాల్గొన్నారు.



హాలియాలో....







నల్లగొండలో..

ఘనంగా బతుకమ్మ సంబురాలు



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

బుధవారం మున్సిపల్ పట్టణ కేంద్రంలో గ్రామాలలో ప్రకృతి పువ్వులతో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా పువ్వులను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ మహిళలు కన్నుల విందుగా జరుపుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా తీరొక్క పువ్వుతో తంగేడు పట్టుకుచ్చు, చామంతి, గునుగు, పువ్వు బతుకమ్మలను పేర్చి తెలంగాణ మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిదోవ రోజు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా మహిళలు నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతాలలో ఉయ్యాల పాటలతో ప్రారంభమై ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ మహిళలు 11వ వార్డులో కౌన్సిలర్ కుడికాల అఖిల బలరాం బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. గ్రామాలలో మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

చండూరు: మున్సిపల్ కేంద్రంలో, మండలంలో



చండూరు...

ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, ఆటపాటలతో నృత్యం చేసుకుంటూ, ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సుబ్రమణ్య దేవాలయం, పలు చోట్ల నవరాత్రుల మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో బతుకమ్మను ఆడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్ పర్సన్ దోటీసుజాత వెంకటేష్ యాదవ్, సింగిల్ విండో చైర్ పర్సన్ కోడి సుష్మ వెంకన్న, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

హాలియా: హాలియాలోని శ్రీ శ్లోక స్కూల్ లో బుధవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా శ్రీ రిక్కల ఇంద్రసేనారెడ్డి , మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, పాల్గొని వారు మాట్లాడుతూ మన తెలంగాణా ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో, సంప్రదాయాలతో తీరొక్క పూలను తీసుకొచ్చి, వాటిని పేర్చి అందరు ఒక్కచోట పెట్టి ఆడిపాడారు. మొదటి బహుమతి 3500 విలువగల పట్టుచీర , రెండవ బహుమతి 2500 విలువగల పట్టుచీర, మూడవ బహుమతి 1500 విలువగల పట్టుచీరలను గెలుపొందిన మహిళలకూ అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు, ప్రిన్సిపాల్, స్కూల్ డైరెక్టర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజపేట: తెలంగాణ సంస్కృతి సంప్రదాయంలో భాగంగా అతి ముఖ్యమైన బతుకమ్మ పండుగ బుధవారం రాజపేట, పారుపల్లి,కుర్రారం,బొందుగుల, సోమారం,నెమిల తదితర గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మతో ఆరంభమైంది.పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు తంగేడు, గునుగు, ముత్యాలపూలు, ఇతర అందుబాటులోని పూలను సేకరించి బతుకమ్మను అందంగా పేర్చి ప్రధాన కూడళ్లలో, దేవాలయాల ముందు సామూహికంగా బతుకమ్మలను ఏర్పాటు చేసి మహిళలు పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ ఎంగిలిపూల బతుకమ్మను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రజాగృతి ఉపాధ్యక్షురాలు మంచాల వరలక్ష్మి శ్రీనివాసులు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.మండలకేంద్రంలోని శ్రీ రామకృష్ణసాయి మందిరం వద్ద ఎంగిలిపూల బతుకమ్మ పండుగ అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న కొలనులో పాటలు పాడుతూ నిమజ్జనం చేశారు.

హాలియా : తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన వెంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చుకొని వీదుల వెంట ప్రదర్శనగా వెళ్లి ఒకచోట చేర్చి సంస్కృతి సంప్రదాయాలైన పాటలను పాడుతూ కోలాటాలను వేస్తూ గడిపారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

ఆలేరుటౌను: ఆలేరు మండల కేంద్రంలో బుధవారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలని మహిళలు, భక్తి శ్రద్ధలతో



ఆలేరుటౌను...

అందంగా ముస్తాబు చేసి, ఒకచోట పేర్చి ఆడుతూ పాడుతూ నిర్వహించారు. శ్రీ సంతోష్ మాత దేవాలయం, శ్రీ కనకదుర్గ ఆలయం, శ్రీగోదాదేవి, లక్ష్మీదేవి సహిత రంగనాయక ఆలయం, బొడ్రాయి, పోచమ్మ వాడ, కురుమా సంఘం, భారత్‌నగర్, అంబేద్కర్ నగర్, రెడ్డిగూడెం, బీసీ కాలనీ, సిల్క్ నగర్, క్రాంతి నగర్, బృందావన్ కాలనీ, కాటమయ్యనగర్, ఆదర్శనగర్ తో పాటు బహదూర్ పేట, సాయి గూడెంలలో మహిళలు ఒకచోట సామూహికంగా చేరి బతుకమ్మల చుట్టు తిరుగుతూ ఆడి పాడారు. మండలంలోని కొలనుపాక గ్రామంలో సోమేశ్వరాలయం, గ్రామపంచాయతీ రైతు వేదికల వద్ద మహిళలు సామూహికంగా బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. రాఘవపురం, బైరాన్ నగరం, పటేల్‌గూడెం, శ్రీనివాస్పురం, శివలాల్ తండా, కంది గడ్డ తండా, గుండ్లగూడం, టంగుటూరు, శారాజుపేట, తూర్పుగూడెం, మందనపల్లి, కొల్లూరు, తూర్పుగూడెం, శర్బనాపురం, మంతపురి గ్రామాలలో పాలు కాలనీలలో మహిళలు సామూహికంగా బతుకమ్మలను ఆడి పాడారు. చిన్నారులు పెద్దలు టపాసులు పేల్చి సంబరాలలో పాల్గొన్నారు.